పాలకుర్తి వాణి
మన పల్లె.. మన ముచ్చట్లు



## సర్పంచ్ పదవికి వేలంపాట

- రూ.73 లక్షలకు ఏకగ్రీవం

2

సంపుటి : 01 | సంచిక : 76 | వరంగల్ | మంగళవారం, 01 డిసెంబర్ 2025 | పేజీలు : 03

# నాణ్యత పాటించకుంటే కఠిన చర్యలు

### మేడారం అభివృద్ధి పనులపై సీఎం రేవంత్ రెడ్డి

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** మేడారం అభివృద్ధి పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, అధికారుల ను ఆదేశించారు. ఏమాత్రం పొరపాట్లు దొర్లిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అధికారులు, ఇంజినీర్లు క్షేత్ర స్థాయిలో ఉండి పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించా లని, ఆయన అధికారులకు సూచించారు.మేడారం అభివృద్ధి పనులపై తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. రాతి పనులతో పాటు రహదారులు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, గద్దెల చుట్టూ భక్తుల రాకపోకలకు సంబంధించిన మార్గాలు, భక్తులు వేచి చూసే ప్రదేశాలు ఇలా ప్రతి ఒక్క అంశంపైనా ముఖ్యమంత్రి అధికారులకు సూచనలు చేశారు.పనులు సాగుతున్న తీరుపై ప్రదర్శించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను పరిశీలించిన ముఖ్యమంత్రి పలు ప్రాంతాల్లో తీసుకోవా ల్సిన జాగ్రత్తలను సూచించారు.ఆర్ అండ్ బీ, విద్యుత్ శాఖ, దేవాదాయ శాఖ, అటవీ శాఖ, స్థపతి శివనాగిరెడ్డి సమన్వయం తో సాగాలని సీఎం సూచించారు. అభివృద్ధి పనుల్లో ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలకు పెద్ద పీట వేయాలని సీఎం తెలిపారు. నిర్దేశిత సమయంలోనే అభివృద్ధి పనులు పూర్తి కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.



ఈ సమావే శంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, తో పాటు ముఖ్య మంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శి కే.ఎస్.శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, ఆర్ అండ్ బీ ఈఎన్సీ మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## పలు పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

- కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపు

2లో

WANTED
విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



పాలకుర్తి వాణి

epaper.palakurthivani.com

2

మన పల్లె.. మన ముచ్చట్లు | మంగళవారం, 01 డిసెంబర్ 2025

# బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకులు

## ఆహ్వానించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పాలకుర్తి వాణి, తొర్రూర్ :** తొర్రూర్ మండలం నాంచారి మదూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మూల ఉపకర్ రెడ్డి, గుడిబండ తండా గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బానోతు రమేష్, వంకుడోత్ దేవ, ఇంకా పలువురు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్‌ను వీడి బీ ఆర్ ఎస్ పార్టీలో చేరారు. నాంచారి మదూర్ గ్రామంలో మూల ఉపకర్ రెడ్డి తో పాటు ఇమ్మడి రాము, ఇమ్మడి రమేష్, మూల రాజు* తో పాటు సుమారు 40 మంది గుడిబండ తండా కి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు 20 మంది మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకుని బీఆర్ఎస్‌లో చేరారు. నాంచారి మాదూర్ బీ ఆర్ఎస్ గ్రామ శాఖ ఏకగ్రీవంగా ఎంపిక చేసిన సర్పంచ్ అభ్యర్థి మంద మల్లేష్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండలాధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్,మదూర్ గ్రామ ఇంచార్జ్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కుంభం సుకన్య,మాజీ సర్పంచ్ గుతుక యాదలక్ష్మి,మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు గుంటుక కుమార్,సుధాకర్ సంపత్, శ్రీనుతో పాటు మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# గూడూరు సీపీఎం సర్పంచ్ అభ్యర్థిగా శాంతమ్మ సారయ్య

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలం గూడూరు సీపీఎం శాఖ సమావేశం సోమవారం నిర్వహించారు. గడ్డి సమ్మయ్య అధ్యక్షత వహించగా సిపిఎం పాలకుర్తి మండల కార్యదర్శి మాచర్ల సారయ్య మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా పార్టీలో అనే కొన సాగుతూ ప్రజల స్థానిక సమస్యల పరిష్కారం కొరకు అనేక పోరాటాలు చేశామని అన్నారు. గూడూరు గ్రామపంచాయతీలో గతంలో కూడ సిపిఎం ఆరు వార్డులతోపాటు , ఉపసర్పంచి పదవి కూడ నిర్వహించిన చరిత్ర సిపిఎంకు ఉందని వివరించారు.అన్ని వర్గాల ప్రజలతో సమన్వయంగా పనిచేస్తున్నందున ఈసారి పార్టీ కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషిచేసి బోర్డు సర్పంచి తోపాటు ప్యానల్ మొత్తం గెలుపుకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో పాల్గొన్న సభ్యులందరూ సర్పంచ్ అభ్యర్థిగా మాచర్ల శాంతమ్మ_ సారయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచ్ అభ్యర్థితో పాటు ఏడు వార్డులకు అభ్యర్థులను ఎంపిక చేశారు. సమావేశంలో మాసంపల్లి నాగయ్య, బెల్లి సంపత్, చెరుపల్లి కొమురయ్య, నాయిని శ్రీను పార్టీ సభ్యులు, సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ నామినేషన్ల ప్రక్రియ పరిశీలన

**పాలకుర్తి వాణి, జనగామ:** జనగామ జిల్లా నర్మెట్ట మండలాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) పింకేష్ కుమార్ సోమవారం పరిశీలించారు. వడ్లకొండ గ్రామ పంచాయతీ నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించి, దరఖాస్తుల స్వీకరణ, పత్రాల పరిశీలన, నామినేషన్ రిజిస్టర్‌లు, వీడియో రికార్డింగ్, భద్రతా చర్యల అమలు వంటి అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు. తదుపరి నర్మెట్ట మండలంలోని హన్మంతపూర్ క్లస్టర్ నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి, ఎన్నికల ఏర్పాట్లు, అభ్యర్థుల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ, సిబ్బంది సమన్వయం, నియమావళి అమలు వంటి అంశాలను పరిశీలించారు. కార్యక్రమంలో సుహాసిని, అధికారులు పాల్గొన్నారు.



# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి..!

## గులాబీ జెండా ఎగరవేయాలి

## బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్

**పాలకుర్తి వాణి, దేవరుప్పుల :** పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండలం పెద్దమదుర్ గ్రామంలో గులాబీ జెండా ఎగిరే విధంగా బిఆర్ ఎస్ శ్రేణులు పనిచేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, పల్లా సుందర్ రాం రెడ్డి లు అన్నారు. పెద్దమదుర్ సమావేశంలో పోటీ అభ్యర్థుల విజ్ఞప్తులను బిఆర్ఎస్ దేవరుప్పుల మండల కమిటీ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దమదుర్ సర్పంచ్ కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తంచేశారు. ఏది ఏమైనప్పటికీ మనం అందరం కలిసికట్టుగా పనిచేసి మన అభ్యర్థుల గెలుపును దయాకర్ రావు కి కనుక ఇద్దామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను గడప గడపకు తీసుకొని వెళ్లి ప్రచారం నిర్వహించాలని సూచించారు.గతంలో బిఆర్ ఎస్ పార్టీ, దయాకర్ రావు చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు మన పార్టీ అభ్యర్థిని గెలిపిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు బస్వ మల్లేష్ గౌడ్, అధికార ప్రతినిధి సుడిగల హనుమంతు, మండల ఉపాధ్యక్షులు నల్ల ఉమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు బండారి రాములు, మాజీ ఎంపీటీసీ పానుగంటి గిరి,ఉప సర్పంచ్ మానుపాటి వెంకటేష్, సీనియర్ నాయకులు, పెద్దమదుర్ గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.



# సర్పంచ్ పదవికి వేలంపాట

## రూ.73 లక్షలకు ఏకగ్రీవం



**పాలకుర్తి వాణి, చండూరు :** సర్పంచ్ ఎన్నికల్లో లక్షల ఖర్చు పెట్టి పోటీ చేసి, చివరికి గెలుస్తామా, ఓడిపోతామా, అనే భయం కన్నా గ్రామాభివృద్ధికి పాటుపడిన వ్యక్తిని సర్పంచ్ వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో పాట పాడి సర్పంచి పదవిని దక్కించుకున్న సంఘటన నల్గొండ జిల్లా చండూరు మండలం చోటుచేసుకుంది.నల్గొండ జిల్లా చండూరు మండలం, బంగారిగడ్డ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన 11 మంది.ఆ తర్వాత గ్రామంలోని కనకదుర్గ ఆలయ నిర్మాణం, గ్రామాభివృద్ధి కోసం ఏకగ్రీవం చేయాలని నిర్ణయించి సర్పంచ్ పదవిని వేలంపాట నిర్వహించారు.రూ.73 లక్షలకు వేలంపాటలో దక్కించుకున్న మహమ్మద్ సమీనా ఖాసీం అనే అభ్యర్థి.. దీనికి అంగీకరిస్తూ నామినేషన్ విత్ డ్రా చేసుకుంటామని పోటీల్లో ఉన్న అభ్యర్థులు ఒప్పంద పత్రంపై సంతకం చేశారు. దీంతో బంగారిగడ్డ గ్రామ పంచాయతీ ఏకగ్రీవం. సర్పంచిని ఎన్నుకున్నారు.

# దెబ్బతిన్న వంతెనను పరిశీలించిన లీడర్లు



**పాలకుర్తి వాణి, జనగామ :** భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ చిలువేరు అభి గౌడ్ జనగామ, చిటకోడూరు మధ్య ఉన్న ప్రధాన రహదారిపై వరదల కారణంగా తెగిపోయిన (దెబ్బతిన్న) వంతెన (కెనాల్ కాలువ) ప్రాంతాన్ని కాంగ్రెస్ నాయకులతో, గ్రామ అభివృద్ధి కోసం కృషి చేసే నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా, అభి గౌడ్ మాట్లాడుతూ.. ఈ సమస్యను త్వరలోనే పూర్తి చేయడానికి ఎంపీ కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భాస్కర్, యాసరపు కర్ణాకర్, బాల్ని ఉమాపతి గౌడ్, సింగరి ప్రశాంత్ కమలాకర్ తిరుపతి యాదవ్, గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

- **ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**
- **ఈరవెన్నులో బీఆర్ఎస్, సీపీఐ నుంచి కాంగ్రెస్‌లోకి..**



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామానికి చెందిన బీఆర్ఎస్, సి పిఐ(ఎం) నాయకులు 10 మంది తమ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా చేరిన నేతలకు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి, సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిబద్ధత తమను ఆకట్టుకుందని, అందుకే ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు నిర్ణయించుకున్నట్టుగా తెలిపారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే దిశగా పార్టీ శ్రేణులు, కొత్తగా చేరిన నాయకులు చురుకుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు చేరువగా సేవలందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బిరు సోమేశ్వర్, పాలకుర్తి నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షుడు గోనె మహేందర్ రెడ్డి,గాదరి కుమారస్వామి, అనుముల రమేష్, తుడుసు మల్లేష్, లంక ఐలయ్య, పన్నీరు రాజశేఖర్, దామెర, పెద్ద మల్లయ్య,బీర్రు భాస్కర్, జక్కుల ముత్తయ్య,జక్కుల రాజు, పన్నీరు రాజు,పన్నీరు పవన్, నాయకులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే ధర్నా కరపత్రాలు ఆవిష్కరణ

**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 3న జరగనున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని టియుడబ్ల్యూజే ఐజేయు, కౌన్సిల్ సభ్యుడు దూలం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్థానిక మండలలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ.. అక్రిడేషన్ పాలసీని వెంటనే ప్రకటించి కొత్త కార్డులను జారీ చేయాలని, జర్నలిస్టులకు కీలకమైన ఆరోగ్య భీమా పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, వృత్తి కమిటీలను తక్షణం ఏర్పాటు చేసి మీడియా హక్కులను రక్షించాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు. టిడబ్ల్యూజేఐజేయు కోశాధికారి బిజ్జాల వెంకటరమణ, జిల్లా ఈసీ సభ్యులు గిరుకత్తుల శ్రీనివాస్ గౌడ్, మడిపెద్ది కార్తీక్, తులసి వేణు, కందుల బుచ్చయ్య, సుంకరి ఓంకార్,జాటోత్ బాలాజి, కొండ్రతి శ్రీకాంత్ ఎదునూరి మహేష్, జలగం శ్రీను పాల్గొన్నారు.





## కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ నేతలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షతులై బీఆర్ఎస్ పార్టీల నుంచి కాంగ్రెస్ లో కి తరలి వస్తున్నారు.పాలకుర్తి నియోజక వర్గ కేంద్రంలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి సమక్షంలో తొర్రూరు(j) గ్రామంలో వడ్డెర కాలినికి చెందిన అలకుంట్ల వెంకన్న ఆధ్వర్యంలో సుమారు 100 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయం కోసం ప్రతి కార్యకర్త సైనిక వలె కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారయణ, మండల అధ్యక్షుడు గిరగని కుమారస్వామి గౌడ్,తొర్రూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలివేరు బాలరాజు, ఏఎంసి వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, ఓబీసీ సెల్ స్టేట్ కో కోఆర్డినేటర్ పులి గణేష్ గౌడు, పసులది ఐలయ్య, బత్తోజు రామస్వామి, బొమ్మిశెట్టి ఎల్లయ్య, బొమ్మిశెట్టి ఐలయ్య, వల్లేపు మల్లయ్య, బొమ్మిశెట్టి శ్రీను, బొమ్మిశెట్టి కుమార్, పులి భాస్కర్, గ్రామ ముఖ్య కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్న సర్కార్

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలను ఇస్తామని ప్రతిపక్ష హోదాలో రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడంతో తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ యువత వారి తల్లిదండ్రులు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేస్తే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టింది. రాష్ట్రానికి ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి ఉండి రెండు సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఇప్పటివరకు రాష్ట్రంలో ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వకుండా నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారు. దీనిని నిరసిస్తూ హన్మకొండ నయీమ్ నగర్ లో ఏ బి ఎస్ ఎఫ్, సేవాలాల్ విద్యార్థి సేన ఆధ్వర్యంలో భారీ ఆందోళన చేపట్టారు. ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్, సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు కునుసోతు మురళి నాయక్ మాట్లాడుతూ.. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఏ బి ఎస్ ఎఫ్ సేవాలాల్ విద్యార్థి సేన నాయకులు ఇస్లావత్ మోహన్ నాయక్, కునుసోతు ప్రవీణ్ నాయక్, భరత్ కిరణ్, నవ్య సాయి, ప్రవళిక, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థులు వీరే..



దేవరుప్పల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఏల సుందర్ (బీఆర్ఎస్)



చిన్నమాదూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మైదం జోగేశ్వర్ (బీఆర్ఎస్)



దేవరుప్పల సర్పంచ్ అభ్యర్థిగా పెద్ది కృష్ణమూర్తి గౌడ్ (ఇండిపెండెంట్)



పాలకుర్తి మండలం గూడూరు గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా వడ్లకొండ అరుణ



# ఎయిడ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం కీలకం

- **టీఎస్‌జేయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్**

**పాలకుర్తి వాణి, జనగామ :** నివారణ తప్ప చికిత్స లేని ఎయిడ్స్ వ్యాధిని అవగాహనతో అరికట్టి ఆమడ దూరం తరిమికొట్టవచ్చునని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ జనగామ జిల్లా కమిటీ అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్ అన్నారు. సోమవారం జనగామ తెలంగాణ మైనారిటీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో ఎయిడ్స్ డే సందర్భంగా ప్రిన్సిపాల్ కుమారస్వామి అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రోగ నిరోధక శక్తిపై దాడి చేసే హెచ్ఐవీ విచ్చలవిడి శృంగారం వల్ల సంక్రమిస్తుందన్నారు. వ్యాధిపై అవగాహన పెంచుకుని, నిగ్రహశక్తి కలిగి ఉండాలని కోరారు. యూనియన్ ఉపాధ్యక్షుడు జి.కృష్ణ హెచ్.ఐ.వి ఎయిడ్స్ పై మాట పాటతో అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఎయిడ్స్‌పై నిర్వహించిన వ్యాస రచన పోటీలోని విజేతలైన పి.మణికంఠ గౌడ్ (ప్రథమ), ఇరుగు అక్షిత్ (ద్వితీయ ), బి.వికాస్ (తృతీయ)కు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మైనార్టీ కళాశాల ప్రిన్సిపాల్ పి.అనిల్ బాబు, యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎం.శివకుమార్, ప్రధాన కార్యదర్శి గన్ను కార్తీక్, కోశాధికారి కొన్నె ఉపేందర్, కార్యనిర్వహణ కార్యదర్శి తుంగ కౌశిక్, సభ్యులు అఫ్రోజ్, ఓంకార్, అయిలా నర్సింహచారి, ఉపాధ్యాయులు పెట్లోజు సోమేశ్వరాచారి, ఉపాధ్యాయులు సైదులు, సందీప్, సల్మాన్, శంకరాచారి,మహేందర్ పాల్గొన్నారు.




Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341